సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
మంగళవారం 14 మే 2024
పేజీలు : 15

# పార్లమెంట్ ఎన్నికలు వంద రోజుల పాలనకు రెఫరెండం

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి





కొడంగల్, మేజర్ న్యూస్ (మే 13): పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వ వంద రోజుల పాలనకు రెఫరెండమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం కొడంగల్‌లో తన నివాసంలో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39.5 శాతం ఓట్లు రాగా ఈ ఎన్నికల్లో అంతకు మించి వస్తాయన్నారు. బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండమని చెబుతుందని, సెప్టెంబరు 17, 2025తో మోదీకి 75 ఏళ్లు నిండుతాయని ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చుకోవాలన్నారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం అన్నారు. మిగతా 3లో

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన

# లోక్‌సభ పోలింగ్

- జిల్లా వ్యాప్తంగా 68.2 శాతం పోలింగ్ నమోదు
- కోడంగల్‌లో కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేసిన సీఎం రేవంత్ రెడ్డి
- మర్పల్లిలో ఓటు వేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే13):తెలంగాణ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది.చెదురు మదురు ఘటనలు మినహా జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. వికారాబాద్,తాండూర్,పరిగి,కొడంగల్ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలకు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు ఉదయం 7:00 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. మిగతా 3లో

## చేవెళ్లలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### -పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అభ్యర్థులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 13) ః చేవెళ్ల నియోజకవర్గంలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం నుంచే ఓటర్లు భారీగా బరులుతీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలోని చేవెళ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. చేవెళ్లలో సాయంత్రం 5గంటల వరకు 68.23శాతం నమోదు అయ్యింది. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రముఖులు సైతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో కుమారుడు అనందిత్‌రెడ్డి, కోడళ్లు శ్రీయారెడ్డి, రిషికారెడ్డి, కౌకుంట్ల గ్రామంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి, కుమారులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, పామెన గ్రామంలో బిత్తిరి సత్తి(రవి) ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్దులకు, దివ్యాంగులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చేవెళ్ల పోలింగ్ కేంద్రాన్ని అబ్జర్వర్ రాజేందర్‌కుమార్ కటారియా సందర్శించి పోలింగ్ నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అభ్యర్థులుపార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్లలోని పోలింగ్ కేంద్రాన్ని బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి పరిశీలించారు. ఓట్ల ప్రక్రియ ఎలా జరుగుతుందని పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు.



## మాడ్గుల మండలంలో ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్

- మండలంలోని 50 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తంగా 68.57శాతం పోలింగ్ నమోదు
- చెదురుమదురు ఘటనలు మినహా సజావుగా సాగిన లోక్‌సభ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 13): మాడ్గుల మండలంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 44వేల 189మంది ఓటర్లు ఉండగా మండల వ్యాప్తంగా 50 పోలింగ్ స్టేషన్లలో 30వేల299మంది ఓటుహక్కును వినియోగించుకోగా వారలో 15వేల 684మంద పురుష ఓటర్లు, 14వేల 615మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు మండల ఎన్నికల అధికారి, తహసీల్దార్ సునిల్ తెలిపారు. మండలంలో పోలింగ్ ప్రారంభమైన సమయం మొదలుకొని పోలంగ్ కేంద్రాల ఆవరణలో ఉండి రాత్రి 7-30గంటల వరకు ఓటుహక్కును వినియోగించువారితో కలిపి మండల వ్యాప్తంగా 68.57శాతం ఓట్లు పోలైనట్లు ఆయన తెలిపారు. అదే విధంగా కల్వకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 2లక్షల44వేల405 మంది ఓటర్లు ఉండగా వారిలో లక్షా 77వేల224 మంది ఓటుహక్కును వినియోగించుకున్నట్లు కల్వకుర్తి రాజస్వమండలాధికారి, ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి సబావట్ శ్రీనునాయక్ తెలిపారు. కాగా మాడ్గుల మండలంలో జరిగిన పోలింగ్ సందర్భంగా ఎలాంట అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ పోలీసుశాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఒకటిరెండు చోట్ల చెదురుమదురు ఘటనలు మినహా మండల వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు ఓటుహక్కును వినియోగించుకున్నారు.

సూర్య



# గండిపేట్ మండల పరిధిలో సజావుగా ఎన్నికలు పూర్తి







గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 13) : గండిపేట్ మండల పరిధిలో పార్లమెంట్ ఎన్నికలు సజావుగా పూర్తయ్యాయి. మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్, నార్సింగి మున్సిపాలిటీలలో ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచే ఎన్నికలను పురస్కరించుకొని ఓటర్లు ఓటు వేసేందుకు తరలివచ్చారు. సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ కొనసాగింది. ఈ మేరకు బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర, నార్సింగి మున్సిపల్ కమిషనర్‌లు పోలింగ్ కేంద్రాలను అధికారులతో సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసులు సైతం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అక్కడక్కడ సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ఓటర్లు అధికారులు చేసిన ఏర్పాట్లపై పెదవి విరిచారు. ఈ ఓటింగ్‌లో బీజేఎంసీ, నార్సింగి మున్సిపాలిటీలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని ఓటు హక్కును





వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని పలువురు ప్రముఖులు ఓటర్లను కోరారు.

# జల్ పల్లిలో ప్రశాంతంగా పోలింగ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 13):జల్ పల్లి మున్సిపాలిటీలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి గ్రామం,శ్రీ రామ కాలనీ, షహీన్ నగర్,పహాడీ షరీఫ్ ప్రాంతాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని క్యూ లైన్ లో వేచి ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 55% పోలింగ్ జరిగినట్టు అధికారులు తెలిపారు.

# పర్వేదంలో ఉద్రిక్తత



శంకర్ పల్లి మేజర్ న్యూస్ (మే 13)..... శంకర్పల్లి మండలం పర్వేద గ్రామంలో సాయంత్రం పూట ఉద్రిక్తత చోటుచేసుకుంది. మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో శంకర్ పల్లి డిటెక్టివ్ సిఐ నాగరాజు పర్వేదకు చేరుకుని ఒకసారిగా వృాఎద్దులపై లాఠీతో పని చెప్పాడు. 144 సెక్షన్ అమలులో ఉండగా, గుంపులు గుంపులుగా ఎందుకు ఉన్నారంటూ వృాఎద్దులపై చేయి చేసుకున్నారు. అక్కడ ఉన్న ఇద్దరు వృాఎద్దులకు కొద్దిపాటి గాయాలయ్యాయి. ఆ సమయంలో అక్కడ ఉన్న అన్ని పార్టీలకు చెందిన నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. కాగా డిటెక్టివ్ సిఐ నాగరాజు గ్రామస్తులకు నచ్చ చెప్పారు. దీంతో గ్రామస్తులు శాంతించారు.

# ప్రశాంత:ంగా ముగిసిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్

**- కొత్తూర్ 476, కొత్తగూడ 472 పోలింగ్ కేంద్రాలలో మొరాయించిన ఈవీఎంలు - మీర్‌ఖాన్‌పేట్‌లో స్వల్ప ఉద్రిక్తత**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 13): లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కందుకూరు మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని 61 పోలింగ్ స్టేషన్‌లలో ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన ఉదయం కొంత మందకొడిగా సాగిన మధ్యాహ్నం వరకు పోలింగ్ శాతం పెరిగింది. కొతూర్ 476, కొత్తగూడ 472 పోలింగ్ కేంద్రాలలో అరగంట సేపు ఈవీఎంలు మొరాయించాయి. మీర్‌ఖాన్‌పేట్ గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత ఏర్పడడంతో పోలీసులు చేరుకుని ప్రశాంతత



నెలకొల్పారు. చీమలవాణి కుంట గ్రామ ప్రజలు తిమ్మాపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రం 2.5 కిలోమీటర్లు ఉందని అక్కడికి వెళ్లి తమ ఓటు వేయమని నిరసన తెలిపారు. ఎన్నికల అధికారులు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు తరలించారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘనటలు జరగకుండా పోలీసులు భద్రత ను పెంచారు.

## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 13 )ఆమనగల్లు మండలంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.పట్టణంతోపాటు .మండలంలోని వివిధ గ్రామాలలో పోలింగ్ సరళిని పరిశీలించారు.ఆమనగల్లు పట్టణంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి కుటుంబ సమేతంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం చేసిన ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. బతుకుదెరువు కోసం పట్టణాలలో జీవనం సాగిస్తున్న ఈ ప్రాంత ఓటర్లు ఉదయాన్నే తమ గ్రామాలకు చేరుకొని తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆమనగల్లు మండలంలో ఎన్నికల బందోబస్తును క్రైమ్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తొలిసారి ఓటు పొందిన యువతి యువకులు తమ ఓటుహక్కు ఆనందోత్సవాల మధ్య వినియోగించుకున్నారు. వృాఎద్దులు, దివ్యాంగులు పారిశుద్ధ్య కార్మికుల సహాయంతో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు వేశారు. మండలంలో 31, 381 ఓట్లకు గాను 22, 679 ఓట్లు పోలై 72. 27 శాతం పోలైనట్లు ఎన్నికల అధికారి, తహసిల్దార్ లలిత చెప్పారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న యాక్టర్ శివబాలజీ



మణికొండ, మేజర్ న్యూస్ (మే 13)ః పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపద్యంలో సిని యాక్టర్ శివబాలాజీ, హిరోయిన్ మధుమిత మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వం పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకోని ప్రతి ఒక్కరు ఓటు వేయాలని కోరారు. మీ ఓటుతో దేశ భవిష్యత్తు ముడిపడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డితో పాటు స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్టులో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**అబ్దుల్లాపూర్ మెట్టు లో 60.22 శాతం పోలింగ్ నమోదు.**



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (మే 13) : అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. రెవెన్యూ మండల పరిధిలోని తుర్కయాంజాల్, పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీలతో పాటు 18 గ్రామ పంచాయతీలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమైంది. రెవెన్యూ మండల పరిధిలో 163 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం 1,78,188 ఓట్లకు గాను 1,07,303 ఓట్లు పోలు కాగా 60.22 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్ధార్ రవీందర్రాథ్ దత్తు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించకపోవడంతో ఎన్నికల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడంతో మధ్యాహ్నం వరకు 40 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. తీవ్ర ఎండల నేపథ్యంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయం సమయంలో పోలింగ్ కేంద్రాలకు పోటెత్తడంతో పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా క్యూలైన్లు కనిపించాయి. సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేసేందుకు అవకాశం ఉండటంతో చివరి క్షణాల్లో ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు పరుగులు తీశారు. 6 గంటల లోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. మొత్తం మీద అబ్దుల్లాపూర్ మెట్ మండల రెవెన్యూ పరిధి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

## పట్నంలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కాంగ్రెస్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 13): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నంలోని పలు పోలింగ్ కేంద్రాలాను సందర్చించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కంటే పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడంతో మెజార్టీ అనేది ఎంత వస్తుందని అంచనా వేయలేకపోతున్నామని అన్నారు. కానీ ఏది ఏమైనా సరే కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో ఘోర పరాజయమైందని అన్నారు.

ఢిల్లీలో కవితను అరెస్టు చేయడం వల్ల తెలంగాణలోని ప్రజల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మనోభావాలను బిజెపి పార్టీకి బిఆర్ఎస్ పార్టీ తాకట్టు పెట్టిందని తీవ్రస్థాయిలో ధ్వజమత్తారు.భువనగిరి పార్లమెంటు పరిధిలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బిజెపి పార్టీకి ఓట్లు వేయడంఅంటే కవితను కాపాడుకోవడం కోసం బీజేపి కి బీఆర్ఎస్ సపోర్ట్ చేసిందన్నారు .ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 14 ఎంపీ స్థానాలను కచ్చితంగా గెలుస్తామని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, పాల్గోన్నారు.

## ఓటుతో దేశ భవిష్యత్తు ముడి పడి ఉంది..



మణికొండ, మేజర్ న్యూస్ (మే 13)ః ఓటుతో దేశ భవిష్యత్తు ముడి పడి ఉందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఎన్నికల పోలింగ్ జరుగుతున్న నేపద్యంలో మణికొండ మున్సిపల్‌లోని గవ ర్నమెంట్ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపల్ కౌన్సిలర్ వసంత్‌చౌహన్, వల్లభనేని అనిల్ హేమాంజలి, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, నాయకురాళ్లు కీర్తిలత, శివగంగా తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పార్లమెంట్ పోలింగ్

★ఉదయం నుంచి బారులు తీరిన ఓటర్లు ★ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు

★ పోలీసుల బందోబస్తు ★ మండలంలో 73.16% శాతం..



కోటపల్లి,మేజర్‌న్యూస్ (మే 13):కోట్ పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నోడల్ అధికారి ఆశాజ్యోతి తెలిపారు. సోమవారం ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సందడి కనిపించింది. మండలంలో మొత్తం 26 పోలింగ్ స్టేషనులకు గాను 15298 ఓట్లు పోల్ కాగా.. అందులో పురుషులు 7732, మహిళలు 7566 తమ ఓటు హక్కును వినియోగించున్నారు. మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఓటు వేసేందుకు బారులు తీరారు. ఓటర్ల కోసం అధికారులు అన్ని ఏర్పట్లను చేశారు. ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా అధికారులు పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించారు.

## గుండెపోటుతో మృతిచెందిన జర్నలిస్టు వెంకటయ్య సగరకు రాష్ట్ర సగర సంఘం నివాళులు



బొంరాస్‌పేట్,మేజర్‌న్యూస్ (మే13): గుండెపోటుతో ఆదివారం మృతి చెందిన బొంరాస్‌పేట్ ఈనాడు దినపత్రిక విలేకరి ఉప్పరి వెంకటయ్య సగర అంత్యక్రియలు సోమవారం ఆయన స్వగ్రామం బొంరాస్‌పేట్‌లో జరిగాయి.వెంకటయ్య మృతదేహానికి ఆయన నివాసంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, టి.యు.డబ్ల్యూ.జే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి రవి సగర, సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమయ్య సగర, సగర సంఘం నాయకులు యాదయ్య సగర, కృష్ణ సగర తదితరులు ఉన్నారు.

## టీటీడీ దేవస్థానంలో జుంటుపల్లి భజన మండలి భజన సంకీర్తనలు



యాలాల మేజర్ న్యూస్ (మే 13): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ అఖండ హరిరామ సంకీర్తనం భజన సంకీర్తనలు ఆలపించారు. ప్రతి సంవత్సరం మదిరగానే ఈ సంవత్సరం కూడా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఆహ్వానం అందడంతో జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి భజన మండలి సభ్యులు తిరుపతికి వెళ్లి అఖండ భజనలో పాల్గొని భజన సంకీర్తనలు ఆలకించారు. అనంతరం దేవస్థానం వారు భజన మండలి సభ్యులను సన్మానించి వారికి ఉచిత దైవ దర్శనం కల్పించారు,ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు పి శ్రీశైల్ రెడ్డి,పి కృష్ణారెడ్డి,గోసై కిష్టప్ప మేదరి చిన్నయ్య,కటిక శివరాము,కోయిలకొండ భీములు,నీరటి ఆశప్ప బుల్కాపురం రాములు, కుదురుమల్ల రాములు బుల్కాపురం వెంకటప్ప తదితర భజన భక్తులు పాల్గొన్నారు.

## అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి : ఈటెల రాజేందర్



మేడ్చల్ మేజర్ న్యూస్ (మే 13): ప్రజాస్వామ్యం లో ఓటుకు విశేష ప్రాధాన్యం ఉందని,ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్‌అన్నారు.మేడ్చల్ లోని పూడూర్‌గ్రామంలో సోమవారం ఓటు హక్కును కుటుంబసమేతంగా వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కువినియోగించడం పవిత్ర కార్యక్రమంఅన్నారు. ధర్మ రక్షణ, అభివృద్ధి కోసంమరోసారి బీజేపీని గెలిపించాలనికోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో మద్యం,నోట్లతో ప్రలోబాలకు గురి చేయడం,నేతలకు వెల కట్టడం బాధాకరం అన్నారు. త్వరలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే పరిస్థితులు వస్తాయని ఆయన ఆకాంక్షించారు.

## పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోంచుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 13): సార్వత్రిక ఎన్నికలకు ఓటర్లతో పాటు అభ్యర్థులు ఉదయాన్నే వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, వారి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మర్రిరాజశేఖర్ రెడ్డి సికింద్రాబాద్ బోయినపల్లిలో సెయింట్ రీటా పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోగా, మంత్రి మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఓటు వినియోగించుకున్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి సోమవారం మల్కాజిగిరి,కంటోన్మెంట్ పరిధిలో పలు ఎన్నికల కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులను అడిగి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. పోలింగ్ శాతం పెంచేలా చూడాలని ఓటర్ లను వారు కోరారు. కేంద్రాల్లో ఎమైన ఇబ్బందులు ఉన్నాయా అని ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన లోక్‌సభ పోలింగ్

***మొదటిపేజీ తరువాయి...*** ఉదయం 7:00 గంటల నుంచి ఉదయం 09:00 గంటల వరకు కాస్త మందకొడిగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉదయం11:00 గంటల తరువాత ఓటింగ్ శాతం పెరిగింది.మధ్యాహ్నం 1:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.జిల్లాలో సాయత్రం 6:00 గంటల వరకు 68.2% పోలింగ్ నమోదు అయ్యింది.జిల్లా వ్యాప్తంగా రాత్రి 10 గంటల వరకు అందిన సమాచారం మేరకు వికారాబాద్ నియోజకవర్గంలో 69.44%ఓటింగ్ నమోదు కాగా,కొడంగల్ నియోజకవర్గంలో 71.04% ఓటింగ్ నమోదు కాగా,తాండూర్ నియోజకవర్గంలో 66.34% ఓటింగ్ నమోదు కాగా,పరిగి నియోజకవర్గంలో 65.98% ఓటింగ్ నమోదైంది.ఫైనల్ ఓటింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది.వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లిలోని సంఘం లక్ష్మీబాయి పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి దంపతులు,ఎస్పీ కోటిరెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదే విధంగా సంఘం లక్ష్మీబాయి పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రాజేంద్రకుమార్ కటారియా పరిశీలించారు.అదే విధంగా ఆయన కలెక్టరేట్ నుంచి వెబ్ క్యాస్టింగ్ ద్వారా కలెక్టర్ నారాయణ రెడ్డితో కలిసి జిల్లాలో జరిగిన పోలింగ్ సరళిని పరిశీలించారు.సాయంత్రం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ ద్వారా జిల్లాలో జరుగుతున్న పోలింగ్ సరళిని వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్ రా పరిశీలించారు.కలెక్టర్ నారాయణ రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు.జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డి,బీజెపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పరిశీలించారు.జిల్లాలోని కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.మర్పల్లి మండల కేంద్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన ఓటు వేశారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎన్కేపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం గొల్లపల్లి,ధర్మసాగర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో చేవెళ్ల బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేశారు.అదే విధంగా పరిగి నియోజకవర్గం దోమ మండలం శివారెడ్డిపల్లిలో పరిగి ఎమ్మెల్యే టి.రాంమ్మోహన్‌రెడ్డి ఓటు హక్కు వినియోగించుకోగా,పరిగిలో పరిగి మాజీ కె.మహేష్‌రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు.వికారాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్ తన సతీమణీ డా.సబితా ఆనంద్‌తో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి తాండూరు పట్టణంలోని సాయిపూర్‌లో పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి బషీరాబాద్ మండలం ఇందర్‌చేడ్‌లోని పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదే విధంగా రాష్ట్ర మాజీ మంత్రి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తాండూరు పట్టణంలోని జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు వేశారు.అదే విధంగా జడ్పీ చైర్‌పర్సన్,మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పట్నం సునీతారెడ్డి యాలాల మండలం దౌలాపూర్‌లోని పోలింగ్ కే ంద్రంలో తన ఓటు వేశారు.కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో కొడంగల్ మాజీ పట్నం నరేందర్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదే విధంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం జిల్లాలోని నవాబుపేట మండలం చించల్‌పేటలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు జిల్లాలో లోక్ సభ పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊరిపి పీల్చుకున్నారు.జిల్లాలోని వికారాబాద్,తాండూరు,పరిగి నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లోని ఈవిఎంలను రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ధర్మసాగర్ సమీపంలోని బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ క ళాశాలకు తీసుకువచ్చి భద్రపర్చానున్నారు.అదే విధంగా కొడంగల్ నియోజకవర్గానికి చెందిన పోలింగ్ కేంద్రాల్లోని ఈవీఎంలను మహబుబ్‌నగర్ కౌంటింగ్ కేంద్రానికి తరలించి భద్రపర్చనున్నారు.జూన్ 4వ తేదిన పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది.

# పార్లమెంట్ ఎన్నికలు వంద రోజుల పాలనకు రెఫరెండం

***మొదటిపేజీ తరువాయి...*** మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏకు దేశంలో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరన్నారు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తుందని, 400 సీట్లు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. 13 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు పీఎంగా పని చేసిన మోదీ మన రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదని విమర్శించారు. దేశంలో మతపరమైన రిజర్వేషన్‌లు లేవని, సామాజికంగా వెనకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్‌లు అమలులో ఉన్నాయన్నారు. ముస్లిం రిజర్వేషన్‌లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడం లేదన్నారు. దేశ ప్రజలకు మోదీ మాయ మాటలు చెబుతున్నారని, ఇండియా కూటమి పేరుతో కాంగ్రెస్ ప్రజలను ఓట్లు అడుగుతుంటే..మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతుందన్నారు. ఎవరు నామ్ దార్..ఎవరు కామ్ దార్ దీన్ని బట్టి తెలుస్తుందన్నారు. ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తుందని, మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడిన చర్యలు లేవన్నారు. నవనీత్ కౌర్ 15 సెకన్‌ల కామెంట్స్‌పై చర్యలు లేవు కానీ, ఓ వీడియో వైరల్ కేసులో మాపై ఎంహెచ్ఏ రంగంలోకి దిగిందన్నారు. ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనేందుకు ఇదీ నిదర్శనం అన్నారు. బీజేపీ వాషింగ్ మెషిన్‌లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఆదాని, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోదీని ఒక్కటే అడుగుతున్నా..ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపించి ఆదానీ, అంబానీల ఆఫీసుల్లో, ఇళ్లలో సోదాలు నిర్వహించాలన్నారు. మోదీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. రైతు బంధు ఎలా ఇచ్చామో...పంద్రాగస్టులోపు రైతు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను దెబ్బతీసి పెట్టుబడులు గుజరాత్‌కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తుందని ఆరోపించారు. కేసీఆర్‌పై నాకు సానుభూతి ఉందని, మానసిక ఒత్తిడితో, నిరాశతో, భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ కూడా కేఏపాల్ మాదిరిగానే మాట్లాడుతున్నారన్నారు. సమావేశంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 13): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలో సోమవారం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని మద్దూర్ మండలం పర్సాపూర్‌కు చెందిన మ్యాతరి నర్సిములు (36) బతుకుదెరువు నిమిత్తం మొయినాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏపీ 28 ఏఎస్ 5597 నెంబరు గల ద్విచక్రవాహనంపై సొంత గ్రామం పర్సాపూర్‌కు వచ్చాడు. ఓటు వేసిన అనంతరం తిరిగి వెళ్తుండగా నీటూర్ గేటు సమీపంలో కేఏ 32 సీ 9175 నెంబరు గల బొలేరో వాహనం ఢీకొట్టింది. గమనించిన స్థానికులు మ్యాతరి నర్సిములును చికిత్స కోసం కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భరత్‌రెడ్డి తెలిపారు.

# మండలంలో ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్

- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండ పకడ్బందీ ఏర్పాట్లుచేసిన పోలీసులు - కుటుంబీకులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 13): కడ్తాల్ మండలంలో సోమవారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా ఓటింగ్ గడువు ముగిసే సమయానికి 75.6శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారిణి, మండల తహసీల్ధార్ ముంతాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో 33వేల723మంది ఓటర్లు ఉండగా వారిలో 25వేల497మంది ఓటుహక్కును వినియోగించుకున్నట్లు ఆమె తెలిపారు. ఓటుహక్కును వినియోగించుకున్నవారిలో 16వేల425మంద మహళా ఓటర్లకు 12వేల 188 మంది అదేవిధంగా 17వేల297మంది పురుష ఓటర్లుకు గాను 13వేల308 మంది ఓటుహక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల



పోలింగ్ సజావుగా జరిగేందుకు పోలిసుశాఖ పకడ్భందీ ఏర్పాట్లు చేయగా రావిచేడ్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఏసిపి రంగస్వామిలు సందర్శించి పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు, బందోబస్తును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మనర్సింహ్మారెడ్డి, తన సతీమణి గూడూరు నవనీతరెడ్డితో కలిసి ఓటుహక్కును వినియోగించుకోగా కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరషత్ గ్రామీణాభివృద్దిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ తన సతీమణి జర్పుల శారదతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న నాయకులు











కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 13): లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా సోమవారం కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి కందుకూరు గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ★రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి కొత్తగూడలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ★దెబ్బడగూడలోబీజేపీ పార్టీ మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి నాయకులు ఓటు వినియోగించుకున్నారు. ★అగర్‌మియాగూడలో ఓటు వినియోగించుకున్న బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రేవంత్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, తదితరులు. ★దెబ్బడగూడలో ఓటు హక్కు వినియోగించుకున్న మండల కాంగ్రె స్ ఉపాధ్యక్షుడు సయ్యద్ అజీజ్ ★అగర్‌మియాగూడలో ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి

# ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్‌దే ఘన విజయం

- తెలంగాణ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలు, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలుచేసే 5 న్యాయ పధకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌కు మద్ధతిచ్చిన ప్రజలు
- నర్సాయపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్న ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 13): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రావిర్భావ అనంతరం రెండు దఫాలుగా అధికారం చేపట్టిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు, రేషన్‌కార్డులు, మూడెకరాల భూమి, ఆసరా పెన్షన్లను మంజూరుచేయకపోగా కొత్త పంచాయతిరాజ్ చట్టంతో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్రమోది ప్రభుత్వం గడిచిన పదేండ్ల కాలంగా పెట్రో, డిజిల్, నిత్యావసరాల ధరలను నియంత్రించలేక , దేశంలోని నల్లధనాన్ని వెలికితీసి ప్రతి జన్‌ధన్ ఖాతాలో 15లక్షల రూపాయలు జమచేస్తామన్న హామిని నిలబెట్టుకోకపోగా ఆదాని, అంబానీ లాంటి కార్పేరెట్‌లకు వంతపాడడంతో ప్రజలంతా అటు బిఆర్‌ఎస్, ఇటు బిజెపిల పట్ల విశ్వాసం కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్‌ల అసమర్ధ విధానాలతో విసుగెత్తిన ప్రజలు కాంగ్రెస్‌ను ఆధరించడంతో నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో తెలంగాణలో ప్రజాపాలన కొనసాగుతున్నదన్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా సోమవారం మాడ్గుల మండలం నర్సాయపల్లి తన సతీమణి కొత్త జ్యోతిగౌడ్, కుమార్తే లిఖితగౌడ్, కుమారుడు కొత్త గౌతంగౌడ్‌లతో కలిసి పాండుగౌడ్ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా కొత్తగా ఓటుహక్కు పొందిన పాండుగౌడ్ కుమార్తే, కుమారుడు మాట్లాడుతూ దేశంలో సమర్ధవంతమైన ప్రభుత్వం లేక రోజురోజుకు అవినీతి, అన్యాయాలు పెరిగి సామాన్యప్రజలు ఆవేదనకు గురవుతున్నట్లు, సమర్ధత, నీతి, నిజాయితి కలిగిన పాలకులను ఎంచుకోవడంలో ఓటుహక్కు కీలకమైనదన్నారు. కొత్తగా ఓటుహక్కు పొందిన తాము కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధాని కావాలన్న ఆకాంక్షతో ఓటువేసినట్లు తెలిపారు. అనంతరం పాండుగౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో పదేండ్ల కాలంగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతువ్యతిరేక చట్టాలను అమలుచేయజూస్తే దేశవ్యాప్తంగా అన్నదాతల ఆగ్రహంతో వెనుకడుగు వేసిందని, నేడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారెంటీలతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేస్తామన్న 5 న్యాయ పధకాలకు ఆకర్షితులై రైతులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ ప్రజలంతా కాంగ్రెస్‌కు మద్ధతిచ్చినట్లు తెలిపారు. ప్రజలందరి మద్ధతుతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిలు భారీ మెజార్టీతో ఘన విజయం సాధంచనున్నట్లు పాండుగౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

-ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు కీలకం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 13) ః భారతీయ జనతా పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం ఆయన చేవెళ్ల మండలంలోని గొల్లపల్లి మండల పరిషత్ పాఠశాలలో పెద్ద కుమారుడు అనందిత్‌రెడ్డి, పెద్ద కోడలు శ్రీయారెడ్డి, చిన్న కోడలు రిషికారెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే అత్యంత కీలకమని, తాము తమ పిల్లల భవిష్యత్తుతో పాటు దేశ భవిష్యత్తు కోసం ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పోలింగ్ ప్రక్రియలో విజయవంతంగా పనిచేస్తున్న పోలీసులు, పోలింగ్ సిబ్బందిని ఆయన అభినందించారు. వారి విశిష్ట సేవలను కొనియాడుతూ ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ జోరుగా కొనసాగుతుంది. అలాగే పట్టణ ప్రాంతాల్లో ప్రజలంతా తరలివచ్చి ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు ఆయన భార్య సంగీతారెడ్డి ఉన్నారు.

## ఓటు వేసిన కౌన్సిలర్స్...



మణికొండ, మేజర్ న్యూస్ (మే 13)ః పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో మణికొండ మున్సిపల్‌లోని కౌన్సిలర్స్ పద్మారావు, నవీన్, శ్రీకాంత్ స్వామి నెక్నాంపూర్ గవర్నమెంట్ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పోలింగ్ కేంద్రం వద్ద బిజెపి కార్యకర్తలు..



మణికొండ, మేజర్ న్యూస్ (మే 13)ః లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని పోలింగ్ కేంద్రాల వద్ద బిజెపి కార్యకర్తలను బిజెపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అక్క గౌతమిరెడ్డి కలిసి ఓటింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఓటు హక్కును వినియోగించుకొవడం పై సంతోషం వ్యక్తం చేశారు.

## ఎన్నికల నిర్వహనను పరిశీలించిన ఆమన్‌గల్లు సిఐ ప్రమోద్ కుమార్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 13) : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ 4వ విడత ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఎన్నికల కమీషన్ ఆదేశాల మెరకు మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండెందుకు ఆమన్‌గల్లు సర్కిల్ ఇన్పెక్టర్ ప్రమోద్‌కుమార్ తమ సిబ్బందితో తగు ఏర్పాట్లు చేశారు. మండల పరిదిలోని వెంకట్రావుపేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నకల సరళిని ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేయడానికి వచ్చే వారికి ఇబ్బందులు కలుగకుండా జాగ్రాత్త వహించాలని, వారి ఓటు వారు వినియోగించుకునేలా చూడాని తమ సిబ్బందికి సూచించారు.

# వికారాబాద్‌లో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా సాధారణ పరిశీలకులు రాజేంద్ర కుమార్ కటారియా

▶▶ కలెక్టరేట్‌లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించిన రాజేంద్ర కుమార్ కటారియా

▶▶ జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించిన వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్ రా..



వెబ్ క్యాస్టింగ్ ద్వారా కలెక్టరేట్‌లో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న సాధరణ పరిశీలకులు రాజేంద్ర కుమార్ కటారియా.



సంఘం లక్ష్మీబాయి పాఠశాలలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న సాధరణ పరిశీలకులు రాజేంద్ర కుమార్ కటారియా.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే13)ఃవికారాబాద్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల సరళీని జిల్లా సాధారణ పరిశీలకులు రాజేంద్రకుమార్ కటారియా పరిశీలించారు.జిల్లా కేంద్రంలోని సంఘం లక్ష్మి బాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మాడల్ పోలింగ్ కేంద్రం నెం.137ను ఆయన పరిశీలించారు.ఆయన వెంట ఎఆర్‌ఓ,జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ,తదితరులున్నారు.అదే విధంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ ద్వారా జిల్లా సాధారణ పరిశీలకులు రాజేంద్ర కుమార్ కటారియా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ నారాయణ రెడ్డితో కలిసి పరిశీలించారు.

★కలెక్టరేట్‌లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళీని పరిశీలించిన వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్ రా....

జిల్లా కలెక్టరెట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి ని సోమవారం సాయంత్రం వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్ రా




కలెక్టరేట్‌లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళీని పరిశీలిస్తున్న వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్‌రా.

పరిశీలించారు.ఆయన వెంట జడ్పీ సీఈఓ సుదీర్,ఏవో అమరేంద్రకృష్ణ,తదితరులున్నారు.

# నాగారం మున్సిపల్ 53.03శాతం

**పోలింగ్ కేంద్రాలు 43, ఓటు వినియోగించుకుంది 28,109మంది**



కీసర,మేజర్‌న్యూస్ఃనాగారం మున్సిపల్‌లో పరిధిలో పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికలకు గానూ 53.03శాతం ఓటింగ్ నమోదైంది. సోమవారం ఉదయం 7గంటలకు మొదలైన ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటల వరకు కోనసాగింది. ఉదయం సమయంలో వేగంగా కోనసాగిన ఓటింగ్ మధ్యాహ్నంకు కొంతమేర మందకొడిగా సాగిన సాయంత్రంకు కొద్దిగా పెరిగింది. నాగారం మున్సిపల్ పరిధిలోని నాగారం, రాంపల్లి గ్రామాలు ఉండగా ఎన్నికల అధికార బృందం ఓటర్ల దృష్ట్యా 43పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కాగా మొత్తంగా మున్సిపల్ పరిధిలో పరుషులు 14,889, మహిళలు 13,220 మంది మొత్తంగా 28,109మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు.

# ప్రశాంతంగా ముగిసిన లోక్‌సభ ఎన్నికలు



యాలాల మేజర్ న్యూస్ (మే 13)ః మండలం పరిధిలోని వివిధ గ్రామలలో సోమవారం చేవెళ్ల లోక్‌సభ ఎన్నికలు తాండూరు నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. పలు పోలింగ్ కేంద్రాల్లో, అక్కంపల్లి పగిడిపల్లి గ్రామంలో రేండ్లగడ్డతండా వాసులు దాదాపు మూడు కిలోమీటర్లు నడిచి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అక్కంపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మాణిక్యమ్మ, కొత్త మల్లప్ప కొత్త వెంకటయ్య బి రామచందర్ ఉద్దేరి బాబు, ఎం. రమేష్ వెన్నచెడు తిరుమలయ్య నందిపేట బాలప్ప ఉస్కా ఆశన్న ర్యాలపేట మైపాల్, నగేష్, బంటు శ్రీనివాస్, కమ్మరి రమేష్, కురువ ఆశన్న, సాలెటి అసనప్ప, బి. పకీరప్ప తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### మొరంగపల్లి గ్రామంలో ఓటు వేయుటకు బారులు తీరిన మహిళ ఓటర్లు





మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మే 13)ః మండల పరిధిలోని మొ రంగపల్లి గ్రామంలో తమ ఓటు వేటకు మహిళా ఓటర్లు బారులు తీరారు. సోమవారం చేవెళ్ల పార్లమెంటు స్థానానికి జరిగిన ఎన్నికల్లో మోమిన్ పేట మండల కేంద్రంతో పాటు మండలపరిధిలోని అన్ని గ్రామాలలో మహిళలతోపాటు, పురుషులు యువతి యువకులు, అంగవైకల్యం వయోవృద్ధులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

# ఓటేసిన ప్రముఖులు...

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే13)ఃలోక్‌సభ ఎన్నికల సందర్భంగా పలువురు ప్రముఖులు జిల్లా వ్యాప్తంగా తమ ఓటు కలిగిన ప్రాంతాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.జిల్లాలోని తాండూరు, వికారాబాద్,పరిగి,కొడంగల్ నియోజకవర్గాల్లో అధికారులు,ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



జిల్లా కేంద్రంలోని సంఘం లక్ష్మి బాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ని పోలింగ్ కేంద్రంలో తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.



వికారాబాద్ పట్టణం లోని సంగం లక్ష్మి బాయి పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్పీ కోటిరెడ్డి.



మర్పల్లి మండలం పంచలింగాల్ లో ఓటు హక్కును వినియోగించుకున్న వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి.




జిల్లా కేంద్రంలోని సంఘం లక్ష్మి బాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.



మర్పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర)లో పోలింగ్ కేంద్రంలో తన సతీమణితో కలిసి వెళ్లి ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్.



ధారూర్ మండలం అంతారం గ్రామంలో ఓటు వేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.మాధవ రెడ్డి.

# ఓటు హక్కు వినియోగించుకున్న నాయకులు



బంట్వారం, మేజర్ న్యూస్ (మే 13)ః బంటారం మండలం పరిధిలోని తొర్మామిడి గ్రామంలో సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల లో బంటారం జడ్పిటిసి సంతోష, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కోటపల్లి రాజు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటు వజ్రాయుధం లాంటిదని తమను పరిపాలించే నాయకుడిని ఎన్నుకునే గొప్ప ఆయుధం ఓటు అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడాలంటే ఓటే ఆయుధమని తెలిపారు.



# కాంగ్రెస్‌పై విమర్శలు మాని బిఆర్ఎస్ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలి

**-ఇర్విన్ గ్రామాభివృద్ధిలో మేజర్‌గా ఒక్క టర్మ్ పనిచేసిన కాంగ్రెస్ సర్పంచ్‌దే ప్రధానభూమిక -కాంగ్రెస్ సర్పంచ్ హాయంలోనే విద్యుత్ సబ్‌స్టేషన్, జిల్లాపరిషత్ భవన నిర్మాణం, ప్రైమరీ హెల్త్‌సెంటర్ ఏర్పాటుతో పాటు పేదలకు 530 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, 30మంది భూమిలేని పేదలకు భూపంపిణీ జరిగింది -పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం, సొంత పార్టీ ఎమ్మెల్యే, ఎంపి ఉన్నా ఇర్విన్ కొత్త మండల ఏర్పాటు చేయించలేకపోవడం నిజం కాదా -అభూతకల్పనలతో మసిపూసి మారేడుకాయజేయచూస్తే ప్రజలు విశ్వసించరు : ఇర్విన్ కాంగ్రెస్ ఎస్సీసెల్ మహిళా అధ్యక్షురాలు బద్ది వెంకటమ్మ**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 13): కద్దరేసినా, ఖాకీ తొడిగినా, కష్టనష్టాలు ఎదురైనా వెరవకుండ ముందుకు సాగడం కాంగ్రెస్‌కార్యకర్తలకే చెల్లుతుందని, పూటకో పార్టీ కాండువా కప్పుకునేవారికి కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత లేదని ఇర్విన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు బద్ది వెంకటమ్మ అన్నారు. ఇర్విన్ గ్రామపంచాయతిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదలు ప్రస్తుత తెలంగాణ వరకు దాదాపు 35యేండ్లు కాంగ్రెసేతర పార్టీలకు చెందిన సర్పంచ్‌లు పనిచేయగా ఒకే ఒక్క టర్మ్‌లో మాత్రమే కాంగ్రెస్ సర్పంచ్ పనిచేశారని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో ప్రజల ప్రయోజనార్థం కాంగ్రెస్‌కు చెందిన సర్పంచ్ అనేక అభివృద్ధి పనులు చేపట్టి గ్రామస్థుల అభిమానం చూరగొన్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఒక్కరిద్దరు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ మాజీ సర్పంచ్‌ను ఉద్దేశించి చేసిన విమర్శలకు మాడ్గుల మండలం ఇర్విన్‌లో స్థానిక మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, మహిళలతో కలిసి బద్ది వెంకటమ్మ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కాంగ్రెస్ సర్పంచ్‌గా గాదెమోని యాదయ్యగౌడ్ గతంలో కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఉన్న దివంగత ఎడ్మ కష్టారెడ్డితో మాట్లాడి ఇర్విన్ రైతులు, ప్రజల ప్రయోజనార్థం విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి చొరవచూపినట్లు తెలిపారు. అదేవిధంగా అప్పట్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ పనిచేసిన కూచుకుల్ల దామోధర్‌రెడ్డిని కలిసి ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి పట్టుబట్టి నిధులు మంజూరుచేయించారని, గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి స్థానికులను సమన్వయం చేసి విరాళాలతో స్థలసేకరణ చేసినట్లు బద్ది వెంకటమ్మ వివరించారు. ఇర్వన్ గ్రామ కూడలిలో ఉన్న దేవాలయ నిర్మాణంతో పాటు ఆలయాభివృద్ధికి దోహదం చేసేలా షెట్టర్ల నిర్మాణం చేసింది కాంగ్రెస్ సర్పంచ్ హాయంలో కాదా అని ఆమె ప్రశ్నించారు. ఇర్విన్‌ను మండల కేంద్రంగా ప్రకటించాలని యేండ్ల కాలంగా ఈ ప్రాంత యువకులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నప్పటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్ల కాలంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, తమపార్టీ ఎమ్మెల్యే, ఎంపిలే అధికారంలో ఉన్నప్పటికి ఇర్విన్‌ను కొత్త మండలంగా ఏర్పాటుచేయించలేక బిఆర్ఎస్ నాయకులు చేతులెత్తేసింది నిజం కాదా అని వెంకటమ్మ పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్పంచ్ హాయంలో ఉమ్మడి ఇర్విన్ గ్రామంలో 530 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించగా పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వహాయంలో ఒక్క డబుల్‌బెడ్‌రూం కూడ బిఆర్ఎస్ నాయకులు మంజూరు చేయించలేకపోయారో సెలవియ్యాలని ఆమె కోరారు. అంతేగాకుండ ఉమ్మడి ఇర్విన్ గ్రామంలో 30మంది భూమిలేని పేదలకు భూపంపిణీ చేసింది కాంగ్రెస్ సర్పంచ్ హాయంలోనే అని, ఉమ్మడి గ్రామపంచాయతి పరిధిలోని రాందుగ్యాల, దిల్‌వార్‌ఖాన్‌పల్లి గ్రామాలలో ప్రజల తాగునీటి అవసరాలకు ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం చేయించింది కూడ కాంగ్రెస్ సర్పంచ్ హాయంలోనే అని బద్ది వెంకటయ్య వివరించారు. ఇకనైనా అభూత కల్పనలతో మసిపూసి మారేడు కాయజేయజూడకుండ వాస్తవాలను గుర్తించి మసులుకోవాలని ఆమె బిఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. బద్ది వెంకటమ్మతో పాటు ఇర్విన్ మాజీ వార్డుసభ్యురాలు బద్ది రాములమ్మ, బద్ది భారతమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకురాళ్ళు తోలు జంగమ్మ, సీనుముల సుగుణమ్మ , ఈదుల్లా మొగులమ్మ, కొప్పుల అలివేలు, సీనుముల భీమమ్మా, రేవతమ్మ, గౌరమ్మ, బద్ది ఎల్లమ్మ, బద్ది పార్వతమ్మ, సాలమ్మ, పుష్పమ్మ తదితరులున్నారు.

# శంకర్ పల్లి లో 72.14 శాతం పోలింగ్...



శంకర్ పల్లి మే 13 : శంకర్ పల్లి మండలంలో చెదురు ముదురు సంఘటనల మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పర్వేద గ్రామంలో డిటెక్టివ్ సీఐ నాగరాజు ఇద్దరు వృఎద్దులపై చేయి చేసుకోగా , గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆయన వారికి నచ్చితే చెప్పడంతో వారు శాంతించారు. చందిప్ప గ్రామంలో ఈవీఎం మొరాయించగా , వెంటనే దాన్ని సరి చేశారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగ్రామమైన మాసాని గూడ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి శంకర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( బాలుర) ను సందర్శించి ఓటింగ్ సరళని పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నంతో పాటుగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ సైతం పోలింగ్ సరలిని తెలుసుకున్నారు. మండలంలో 68 పోలింగ్ కేంద్రాల లో 66172 ఓటర్ల కు గాను , 47741మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 32,910 వురుషులు,33262 మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. గత ఎంపి ఎన్నికల్లో కంటే ఈసారి ఓటింగ్ శాతం పెరిగింది. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రతతో ఓటర్లు ఉదయం మరియు సాయంత్రం వేళ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 72. 14 శాతం ఓటింగ్ నమోదు అయింది. శంకర్పల్లి మండలంలోని పలు గ్రామాలలో గత ఎన్నికల్లో కంటే ఈసారి ఓటర్లు ఎక్కువగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఎన్నికల అధికారుల ఆదేశాలు భేకాతరు.....

పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ సెల్ ఫోన్లు తీసుకురావద్దని ఎన్నికల అధికారులు





ఆదేశించినప్పటికీ, శంకర్పల్లిలోని కొన్ని పోలింగ్ కేంద్రాల లోపలి నుండి ఓటర్లు కొంతమంది తమ ఓటు హక్కు వినియోగించే ఫోటోలను సోషల్ మీడియాలో చెక్కర్లు తిరిగాయి. దీంతో ఎన్నికల అధికారుల ఆదేశాల నియంత్రణలో అందరూ అధికారుల నిర్లక్ష్యం అయినట్లు తెలుస్తుంది. ఈ విషయంపై కొంతమంది ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

# సర్వం సకలం..ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి..**



మొయినాబాద్ మేజర్ న్యూస్ :ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసినా పార్లమెంటు ఎన్నికలు ఎట్టకేలకు సోమవారం ప్రశాంతంగా ముగించాయి మండలంలోని 65 పోలింగ్ కేంద్రాల్లో సుమారు 685 పోలింగ్ సిబ్బంది 100 మంది పోలీస్ సిబ్బంది మధ్య ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది వేసవికాలం కావడంతో ఉదయం నుండే ఓటర్లు తమ ఓటు హక్కును పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మధ్యాహ్నం కొంత పోలింగ్ మందకోటిగా సాగిన సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ముగిసేసరికి 70.43% శాతం పోలింగ్ నమోదయింది మండలంలోని కొన్ని గ్రామాల్లో ఈవీఎంలు కొంతసేవు మొరాయించిన తర్వాత యధావిధిగా పోలింగ్ కొనసాగింది మండలంలోని కనకమామిడి తో ల్కట నక్కలపల్లి ఎత్తుబారుపల్లి కేతిరెడ్డిపల్లి సురంగల్ మొయినాబాద్ తదితర గ్రామాల్లోని పోలింగ్ బూతులను ఎన్నికల అధికారి తాసిల్దార్ గౌతమ్ కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు మండల పరిధిలోని ఎనికేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నప్పుడే ప్రజాస్వామ్యం విలువలను కాపాడిన వారమైతామని వారు ఓటరుకు సూచించారు

# ఓటు హక్కు వినియోగించుకున్న కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 13):పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి జల్ పల్లి గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న జల్ పల్లి మున్సిపాలిటీ 21వ వార్డ్ బిఆర్ఎస్ కౌన్సిలర్ షేక్ ఫ మిాద అఫ్జల్. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఓటు మన అందరి బాధ్యతని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.

# యాచారంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతం

**- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం 66.5% పోలింగ్**

**- యాచారంలో 72.79% పోలింగ్ - యాచారంలో కాంగ్రెస్ పార్టీ దే హవా**





యాచారం మేజర్ న్యూస్( మే 13): యాచారంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. మండలంలో ప్రజలు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు చేశారు. యాచారం లో కాంగ్రెస్ పార్టీ వైపు ఓటర్లు మ్రొగ్గు చెప్పారు. బిఆర్ స్ పార్ట్. బిజెపి పార్టీ అభ్యర్థులపై కొంత కులాల వారీగా ఓటర్లు మ్రొగ్గు చూపారు.

ఎన్నికల కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం 66.5% పోలింగ్ జరిగింది. యాచారంలో 72. 79 శాతం పోలింగ్ నమోదయింది. యాచారంలో టోటల్ ఓటర్లు 48,656. పోలైన ఓట్లు మొత్తం 35415. వురుషులు పోలైన ఓట్లు 17,525. స్త్రీలు పోలైన ఓట్లు 17,525 భువనగిరి పార్లమెంటు పోటీ చేసిన అభ్యర్థులు ఓటర్లకు అభినందనలు తెలిపారు. తాడిపర్తి గ్రామంలో దివ్యాంగురాలు తన ఓటును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం పని చేసే నాయకున్ని కి ఓటు వేసే అవకాశం వచ్చినందుకు ఆమె సంతోషపడ్డాడు. నంది వనపర్తి గ్రామంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు తోపాటు మూడెడ్ల వెంకటరెడ్డి. యువకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. చింతపట్ల గ్రామంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి తో పాటు యువకులు సూరం వురుషోత్తం రెడ్డి. నేర్లకంటి యాదగిరి. కాకులరామ్ గణేష్. బ్రహ్మాచారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తపల్లిలో మాజీ సర్పంచ్ ఎండి హబీబ్ ద్దు న్ కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరియు యువకులు పోలే శివ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష దంపతులు యాచారంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. తక్కల్లపల్లిలో మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్. తో పాటు యువకులు యాదగిరి. మాజీ సర్పంచ్ సంతోష రమేష్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# పారిజాత నర్సింహారెడ్డి దంపతులు ఓటు వేశారు



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 13): బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులతో పాటు బందు మిత్రులు కలిసి ఓటు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... కార్పొరేషన్ భారత రాజ్యాంగం లోకసభ ఎన్నికల్లో భాగంగా ఓటును వినియోగించుకున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెసు పార్టికి ఓటు వేసి చేవెళ్ల పార్లమెంటు గడ్డం రంజితరెడ్డి ని భారి మెజార్టితో గెలింపిచాలిని యావత నియోజకవర్గ ప్రజలందరిని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు






ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 13) : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారం గ్రామలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ పాఠశాలలో మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ కుటుంబ సభ్యులు, ఇస్మాయిల్‌ఖాన్ గూడలో మాజీ సర్పంచ్ గొంగళ్ళ మాధవి బాలేష్ కురుమలు తమ ఓటు హక్కును వినియోగించుకోని యువత, మహిళలు, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## తాండూరు సెగ్మెంట్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు ప్రముఖులు

**- ఓటు వేసిన ఎమ్మెల్సీ, జెడ్పి చైర్ పర్సన్, ఎమ్మెల్యే, తాజా మాజీ ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులు**

**- పోలింగ్ కేంద్రాల వద్ద సందడే సందడి - అందరి దృష్టి తాండూరు వైపే**



తాండూరు మేజర్ న్యూస్ (మే 13)ః వికారాబాద్ జిల్లా తాండూరు సెగ్మెంట్ పరిధిలో సోమవారం నాడు వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు వారివారి కుటుంబ సభ్యులతో కలిసి తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నరు. తాండూరు టౌన్ తోపాటు వివిధ మండలాల పరిధిలో ఉన్న తమ ఓటు హక్కును ఆయా పోలింగ్ కేంద్రాల కు వెళ్లి ఓట్లను వేశారు. తాండూరు టౌన్ లోనీ జూనియర్ కళాశాల లో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నరు. మహేందర్ రెడ్డి సతీమణి ఐన వికారాబాద్ జిల్లా జెడ్పి చైర్మన్ మరియు మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డి తాండూరు సెగ్మెంట్ లోనీ యాలల మండలం దౌలపుర్ గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నరు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోనీ సాయిపూర్ లో గల నెంబరు వన్ పాఠశాలలో ఓటు వేశారు. తన సతీమణి అయిన అరుణ రెడ్డి, తనఇద్దరు కుమారులైన శివకుమార్ రెడ్డి, అవినాష్ రెడ్డిలతొ కలిసి ఓటు వేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాతృమూర్తి అయిన సత్యమ్మ పాత తాండూరులో ఓటు వేశారు. అలాగే తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తమ ఓటు హక్కును బషీరాబాద్ మండలంలోనీ తమ సొంత గ్రామమైన ఇందర్ చెడ్ లో ఓటు వేశారు. తమ తల్లి ప్రమోదినీ రెడ్డి, బార్య ఆర్తి రెడ్డి, తండ్రీ విఠల్ రెడ్డి, దగ్గరి బంధువులైన శ్రీశైల్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులతో కలిసి ఓటు వేశారు. వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు తాండూరు సెగ్మెంట్ లోనీ వివిధ పోలింగ్ కేంద్రాలలో ఓటు వేయడంతో ఒక్క ప్రత్యేకత నెలకొని ఉంది. ఆయా కేంద్రాల వద్ద తమతమ అభిమానులు జోరుహోరుగా హంగామా చేసారు. వారివారి వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు ఉన్నారు.

## తాండూరు మండలంలో ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు





తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (మే 13)ఃచేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం తాండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాండూర్ మండలం లో పోలింగ్ 50 కేంద్రాలు ఏర్పాటు చేయగా 55 నెంబర్ నుండి 104 నెంబర్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో తాండూరు మండలంలో 45,115 ఓటర్లు ఉండగా 22 వేల 24మంది పురుషులు, 23 వేల 91 మంది మహిళలు ఉన్నారు. అందులో అందరూ ప్రశాంతమైన వాతావరణంలో తమ తమ ఓట్లను వారి వారి గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఓటర్లంతా ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూ లైన్లలలో నిల్చొని, తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉదయం ఏడుగంటలకు ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. వివిధ గ్రామాల్లోని పలు పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ యంత్రాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వెంటనే అధికారులు అక్కడికి చేరుకొని ఆ సమస్యను పరిష్కరించగా, గ్రామాల్లో ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకుంటే, పట్టణ ప్రాంతాల్లో మాత్రం ఎండ తీవ్రత ఎక్కువ ఉండటంతో ఓటు వేసేందుకు ఓటర్లు ఆసక్తి చూపలేదు. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ సమయం ముగియడంతో, పోలింగ్ అధికారులు ఈవిఎం లతో పాటు వివిప్యాట్ యంత్రాలను అఫ్ చేసి, వాటిని వెబ్ కాస్టింగ్ నడుమ జాగ్రత్తగా, వాటి వాటి డబ్బాలలో భద్రపరచి, సీజ్ చేసి, స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. ఎన్నికల సమయం ఇలా ముగిసిందో లేదో, వెంటనే మద్యం దుకాణాలు తెరుచుకోవడంతో, మద్యం ప్రియులు వెంటనే వైన్స్ దగ్గర క్యూ కట్టారు. ఇప్పటి వరకు ఎన్నికల దగ్గర క్యూ కట్టడం చూసిన జనం, ఇప్పుడు మద్యం దుకాణాల్లో లైన్ కట్టడం చూసి ఆర్చర్య పోతున్నారు

## దమ్మాయిగూడ మున్సిపల్ 53.02శాతం

**పోలింగ్ కేంద్రాలు 37, ఓటు వినియోగించుకుంది 24,774మంది**



కీసర,మేజర్‌న్యూస్ఃదమ్మాయిగూడ మున్సిపల్‌లో పరిధిలో పార్లమెంట్ ఎన్నికలకు గానూ 53.02శాతం ఓటింగ్ నమోదైంది. సోమవారం ఉదయం 7గంటలకు మొదలైన ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటల వరకు కోనసాగింది. ఉదయం సమయంలో వేగంగా కోనసాగిన ఓటింగ్ మధ్యాహ్నాంకు కొంతమేర మందకొడిగా సాగిన సాయంత్రంకు కొద్దిగా పెరిగింది. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని దమ్మాయిగూడ, ఆహ్మద్‌గూడ, ఆర్‌జికె కాలని, కుందన్‌పల్లి గ్రామాలు ఉండగా ఎన్నికల అధికార బృందం ఓటర్ల దృష్ట్యా 37పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కాగా మొత్తంగా మున్సిపల్ పరిధిలో 46,726మంది ఓటర్లు ఉండగా పరుషులు 12,965, మహిళలు 11,809 మంది మొత్తంగా 24,774మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**★ ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు, రాజకీయ నాయకులు,యువకులు**



పూడూరు మేజర్ న్యూస్ (మే 13): మండల పరిధిలోని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు తహసిల్దార్ రమాదేవి తెలిపారు. ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ 72% గా నమోదైనట్లు తెలిపారు. అనంతరం పలువురు మేధావులు రాజకీయ నాయకులు,మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కు కలిగి ఉండి వేయకుండా ఉండరాదని తెలిపారు.

## బంట్వారంలో ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు

**★ పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు**



బంట్వారం, మేజర్‌న్యూస్ (మే 13)ః బంటారం మండల పరిదిలోని రొంపల్లి, బంటారం, సల్బత్తాపూర్ తొర్మామిడి, నాగవరం, బస్వాపురం, యాచారం గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ప్రారంభమైంది. రొంపల్లిలో 75 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ వేయడానికి ప్రజలు ఉత్సాహంగా ముందుకు వచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులుబందోబస్తు నిర్వహించారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 13)ః పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు మేడిపల్లి కమలానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. జరిగిన ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ వైపే మొగ్గు చూపినట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తాండూరు రాజకీయాల్లో మళ్ళీ పాత లొల్లి, పాత గ్రూపులే షురూ

- తాండూరు నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని పట్నం ప్రకటించడంతో రాజకీయాల్లో దుమారం
- కొన్ని రోజులుగా ఎమ్మెల్యేను అంటిపెట్టుకొని ఉన్న నేతలు నిన్న పట్నం చుట్టూ చక్కర్లు
- రాజకీయాల్లో చర్చనీయంగా మారిన సీన్




తాండూరు మేజర్ న్యూస్ (మే 13): వికారాబాద్ జిల్లా తాండూరు రాజకీయాల్లో మళ్ళీ పాత లొల్లి, పాత గ్రూపులే షురూ కావడంతో రాజకీయాల్లో ఎక్కడ చూసినా తీవ్ర చర్చ జరుగుతుంది. పార్లమెంట్ ఓటింగ్ కు సంబంధించి సోమవారం నాడు జరిగిన పోలింగ్ అనంతరం మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తాను తాండూరును వదిలే ప్రసక్తే లేదని ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ప్రకటించడంతో రాజకీయల్లో దుమారం రేగుతోంది. నిన్న జరిగిన ఓటింగ్‌లో పట్నం మహేందర్ రెడ్డి తాండూరులో ఓటు వేయాగ, ఆయన సతీమణి మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డి యాలాల మండలం దౌలపూర్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరులో సాయిపూర్‌లో ఓటు హక్కును వినియోగించుకోగా తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బషీరాబాద్ మండలం ఇందర్ చెడ్ గ్రామంలో ఓటు వేశారు. పలువురు ప్రముఖులు తాండూరు సెగ్మెంట్ లోని వివిధ పోలింగ్ కేంద్రాలలో తమతమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దింతో ఎక్కడ చూసినా రాజకీయాల చర్చ జరుగుతుండగా పట్నం మహేందర్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో తానే రంగంలో ఉంటానని ప్రకటించడంతో మరింత దుమారం రేగుతోంది. గతంలో బీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితో ఐదేళ్ల పాటు గోడవలె గొడవలు జరిగాయి. పట్నం హేందర్ రెడ్డి అనుచర వర్గం కొందరు అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ లో చేరగా.. ఎన్నికల తర్వాత మరికొందరు చేరారు. మహేందర్ రెడ్డి వర్గం కాంగ్రెస్ పార్టీలో చేరికలతో ఎమ్మెల్యేగా మనోహర్ రెడ్డి గెలుపొందాడాని ప్రచారం సాగింది. ఇప్పుడు మహేందర్ రెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్‌తో ఎక్కడ చూసినా చర్చ జరిగుతుంది. గతంలో బీఆర్ఎస్ పార్టీలో రెండు గ్రూపులు బలంగా కొనసాగడం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో కూడా అదే పరిస్థితి నెలకొననున్నదని చెప్పవచ్చు. మహేందర్ రెడ్డి తాండూరుకు రాకా చాలా రోజులు అవుతుంది. ఓటింగ్ వేయడానికి వచ్చిన రోజే ఆ స్టేట్మెంట్ ఇవ్వడంతో ఎక్కడ చూసినా చర్చచర్చ సాగుతుంది. కొన్ని రోజులుగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చుట్టూ అంటిపెట్టుకొని తిరిగిన నేతలు మహేందర్ రెడ్డి రావడంతో ఆయన చుట్టూ చేరిపోయారు. ఎమ్మెల్యే గ్రూపు నేతలు ఆయన చుట్టూ ఉండగా మహేందర్ రెడ్డి గ్రూపుకు చెందిన నేతలు మహేందర్ రెడ్డి చుట్టూ చేరుకున్నారు. తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చుట్టూ ఉన్న నేతలు వెళ్లిపోయిన వారు వెళ్లిపోవడంతో ఆయనను నమ్ముకొని ఉన్న నేతలు ఆయన వెంబడే ఉన్నారు. ఏదేమైనా ఈ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎన్నో మార్పులు చేర్పులు జరిగే అవకాశం ఉన్నదని చెప్పవచ్చు. వందల సంఖ్యలో నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ చేరికల ప్రభావితం ఓట్ల పై పడుతుందా లేదా అనేది ఫలితాల తర్వాత తేలనుంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన వారు మద్యం, డబ్బులు పంపిణీ చేసినప్పటికిని ఒక బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే ఎలాంటి పంపకాలు చేయలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఫలితాల తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందోనని రాజకీయలో చర్చనీయంగా మారనుంది.

# చేవెళ్ల పార్లమెంట్‌లో విజయం కొండాదే... అందేల శ్రీరాములు యాదవ్





బాలాపూర్ మేజర్ న్యూస్( మే 13): సోమవారం ఉదయం నుండి జరిగిన పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికలలో బూతు బూతును పరిశీలించిన భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్, మీర్పేట్,జిల్లెల్గుడా, బాలాపూర్ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల భాగంగా ప్రతి బూతు స్థాయి నెంబర్ లో ఓటర్లను కార్యకర్తలను అందిన శ్రీరాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిదే విజయం అని మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ అన్నారు. కేంద్రంలో మోడీజీ విజయం ఖాయమని కమలం దే హవా కనిపించిందని చెప్పారు. మీర్పేట్ లో కాంగ్రెస్ నాయకులు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఓటర్ల శ్రేణులను సమాయత్తం చేశారని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు. బిజెపి అభ్యర్థి కె.వి.ఆర్ తో కలిసి మధ్యాహ్నం ఓటింగ్ కేంద్రాలను సందర్శించారు. ఉదయం ఎనిమిది గంటలకు స్వగ్రామం నాదర్గుల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న శ్రీరాములు యాదవ్ తెలంగాణలో డబుల్ డిజిట్ పార్లమెంటు సభ్యులు గెలవడంతో పాటు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం అని ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు బడంగ్ పేట మీర్పేట బాలాపూర్ కార్పొరేషన్ కార్పొరేటర్లు మహిళలు వివిధ విభాగాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, బీజేవైఎం అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ





శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 13) : సార్వత్రిక పోరు శంషాబాద్ మున్సిపల్, మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటల నుండి ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగించుకోవడానిక పోలింగ్ స్టేషన్లకు ఉత్సాహంగా బారులు తీరారు. వాతావరణంకూడ తడిగా వుండడంతో ఓటర్లు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండ అన్ని ఏర్పట్లు పూర్తిచేశారు ఎన్నికల అధికారులు పటిష్టమైన బందోబస్తుతో ఓటర్లకు భధ్రత కల్పించారు పోలీసు అధికారులు. ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్, మున్సిపల్ చైర్పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి, జడ్పీటీసీ తన్విరాజు, ఎంపీటీసీ సంగీతాసిద్ధేశ్వర్, వివిద పార్టీల నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 5 గంటల వరకు శంషాబాద్ వ్యాప్తంగా 64.6 శతం పోలింగ్ నమోదు కాగా ఓటింగు సరళి మాత్రం కొనసాగుతోంది పాల్‌మాకుల్, కొత్వాల్‌గూడ, పెద్దతూప్ర, నర్ఖూడ, జూకల్, సుల్తాన్‌పల్లి లాంటి గ్రామాల్లో 85 శాతం ఓటింగు నమోదు కావడం గమనార్హం. చివరి ఫలితం రావాల్సి వుంది సరాసరిన శంషాబాద్ వ్యప్తంగా 62,431 ఓట్లు పోలౌవడం జరిగింది 70 శాతం పోలింగు నమోదు జరగిందని అధికారులు తెలిపారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి





యాలాల మేజర్ న్యూస్ (మే 13): మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో సోమవారం సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ తాండూరు నియోజకవర్గ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జెడ్పి చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి దౌలాపూర్ గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు విచక్షణతో అలోచించి అవినీతి రహిత పాలన అందించే వారికీ మీ అమూల్యమైన ఓటు వేయాలని తెలిపారు. భారత దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవలన్న అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్న, రాబోయే రోజులలో భవిష్యత్ బాగుండాలన్న ప్రజలు, యువకులు,విద్యార్థులు, కార్మికులు, కర్షకులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దౌలాపూర్ గ్రామంలో సునితమ్మతో పాటు యాలాల మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు, డీసీసీబీ డైరెక్టర్ రవి గౌడ్, కౌన్సిలర్ విజయదేవి, యాలాల పిఎసిఎస్ వైస్ చేర్మెన్ వడ్డే రాములు, గిరిజాపూర్ బుధవారం హన్మంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కలాల్ చంద్రశేఖర్ గౌడ్, రామచందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పోలింగ్ సరళిని పరిశీలించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 13):మహేశ్వరం నియోజకవర్గంలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరలిని పరిశీలించారు చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి.మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల,షాహిన్ నగర్ లోని విఐపి స్కూల్ లలో జరుగుతున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ సరలిని సోమవారం మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందేలా శ్రీరాములు యాదవ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామం పట్టణంలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుందన్నారు. వాతావరణం అనుకూలంగా ఉన్నందున ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు బిజెపి,బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ఓటు వినియోగించుకున్న మాజీ మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( మే 13): లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మాజీ హోం మంత్రి, రాజ్య సభ సభ్యులు తూళ్ళ దేవేందర్ గౌడ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాటి 392 పోలింగ్ బూత్‌లో తన సతీమణి, కుమారులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్, వినయేందర్ గౌడ్‌లు ఓటు హక్కును వినియోగంచుకున్నారు.